@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || ఆదివారం 04, ఆగస్ట్ 2024 || పేజీలు: 04

## ప్రముఖ నృత్యకారిణి

# యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

- 7 నెలలుగా ఢిల్లీ అపోలో ఆసుపత్రి ఐసీయూలో చికిత్స
- మదనపల్లెలో జననం.. అసలు పేరు యామినీ పూర్ణతిలకం
- 17వ ఏటనే చెన్నైలో నృత్య ప్రదర్శనతో అరంగేట్రం
- భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాల్లో ప్రావీణ్యం
- దేశ, విదేశాల్లో వేలాది ప్రదర్శనలతో ఖండాంతర ఖ్యాతి
- పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్‌తో సత్కరించిన ప్రభుత్వం



వివరాలు 02లో..

## మూడు నెలల్లోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

# పూర్తి చేయండి

నిబంధనలకు లోబడి దరఖాస్తుల క్రమబద్ధీకరణ

నాలుగేళ్లుగా దరఖాస్తుదారుల ఎదురుచూపులు

కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

వివరాలు 2





## ఎస్సీ వర్గీకరణ కేసు..

# సుప్రీంలో అనుమతి

- సుప్రీం మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వీ రమణ చొరవ
- కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ మాదిగ

2





## పేదల సంక్షేమమే లక్ష్యంగా

# కాంగ్రెస్ పాలన

### రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం

- రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం
- ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం
- కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్
- కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన

జయశంకర్ భూపాలపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 03:

పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీ నగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, మిగతా 2లో..



## కృష్ణా ఆయకట్టుకు

# నీరు..

- ఎగువ నుంచి భారీ వరద, ప్రాజెక్టులన్నీ నిండుగా ఉండటంతో విడుదలకు నిర్ణయం
- 14 లక్షల ఎకరాల్లో పంటల సాగుకు ఊపిరి.. 'గోదావరి'పై 15 రోజుల్లో సమీక్ష
- రేపు తెరుచుకోనున్న నాగార్జున సాగర్ గేట్లు

2

## వరి, ఇతర పంటల విత్తనాల

# ఉత్పత్తి పెంచాలి

- ఖమ్మం మార్కెట్‌ను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలి
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సమీక్షలో మంత్రి తుమ్మల

హైదరాబాధ్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 03:

తెలంగాణలో వరితో పాటు ఇతర పంటల విత్తనాల ఉత్పత్తిని పెంచాలని, అందుకు అధికారులు కొత్త ఆలోచనలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సచివాలయంలో మిగతా 2లో..






# అమెరికాకు సిఎం రేవంత్

- మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం
- పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 03:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం కానుంది. శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరి వెళతారు. మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే మిగతా 2లో..



## అసెంబ్లీలో బీఆర్ఎస్

# గొంతు నొక్కారు

- చర్చలకు అవకాశం లేకుండా చేశారు
- కెసిఆర్‌ను తిట్టేందుకు సభను నడిపారు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

2

## 3 మాసాల్లోగా ఎల్ఆర్ఎస్

# ప్రక్రియ పూర్తి చేయండి

**జయశంకర్ భూపాలపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 03:**

తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) పక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లేగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళా రుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాల కు లబ్ధి చేకూర్చే ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార పక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ పక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా

# కాంగ్రెస్ పాలన

(మొదటి పేజీ తరువాయి..)

పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్ధించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపా రు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఓకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించు కోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడ మే లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగా లు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

# అమెరికాకు సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ టూర్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది. నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరే ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు సాయంత్రం తెలంంగాణ ఎన్ఆర్ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్బీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు.

## ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి

# కన్నుమూత

- 7 నెలలుగా ఢిల్లీ అపోలో ఆసుపత్రి ఐసీయూలో చికిత్స
- మదనపల్లెలో జననం.. అసలు పేరు యామినీ పూర్ణతిలకం
- 17వ ఏటనే చెన్నైలో నృత్య ప్రదర్శనతో అరంగేట్రం
- భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాల్లో ప్రావీణ్యం
- దేశ, విదేశాల్లో వేలాది ప్రదర్శనలతో ఖండాంతర ఖ్యాతి
- పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్‌తో సత్కరించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 03:**

ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నృత్య కళాకారిణి యామినీ కృష్ణమూర్తి(84) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో ఆమె గత కొంతకాలంగా బాధపడుతున్నారు. ఏడు నెలల నుంచి ఢిల్లీలోని అపోలో ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లెలో 1940 డిసెంబరు 20న యామిని జన్మించారు. ఆమె అసలు పేరు యామినీ పూర్ణతిలకం. తల్లి లక్ష్మి, తండ్రి మంగరి కృష్ణమూర్తి సంస్కృత పండితుడుగా మదనపల్లె ప్రాంతంలో పేరుగాంచారు. ఆమెకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. యామిని చిన్నప్పుడే కుటుంబం తమిళనాడుకు వెళ్లింది. తండ్రి ప్రోత్సాహంతో ఐదేళ్ల వయసులోనే చెన్నైలోని రుక్మిణీదేవి అరుండేల్ కళాక్షేత్రంలో యామిని భరతనాట్యం నేర్చుకోవడం ప్రారంభించారు. అటుపిమ్మట వీరి కుటుంబం చిదంబరంలో స్థిరపడ్డారు. కాంచీపురం ఎల్లప్ప పిళ్లై, చొక్కలింగం పిళ్లై, బాలసరస్వతి, తంజావూరు కిట్టప్ప, దండాయుధపాణి వద్ద భరతనాట్యంలో యామిని శిక్షణ పొందారు. వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి, చింతా కృష్ణమూర్తి, పసుమర్తి వేణుగోపాల కృష్ణశర్మ వంటి వారివద్ద కూచిపూడి నృత్యంలోనూ, పంకజ చరణ్‌దాస్, కూలూ చరణ్ మహాపాత్ర వద్ద ఒడిస్సీ నృత్యంలోనూ శిక్షణ పొందారు. ఎం.డి. రామనాథన్ వద్ద కర్ణాటక సంగీతం నేర్చుకోవడంతో పాటు కల్పక్కం స్వామినాథన్ వద్ద వీణ వాయించడంలో తర్ఫీదు పొందారు. అనతికాలంలోనే భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించిన యామిని తన 17వ ఏటనే 1957లో చెన్నైలో నృత్య ప్రదర్శనతో అరంగేట్రం చేశారు. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాల్లో నిష్ణాతురాలైన యామినీ కృష్ణమూర్తి ప్రతిభకు గాను పద్మశ్రీ (1968), పద్మభూషణ్ (2001), పద్మ విభూషణ్(2017)తో పాటు భరతనాట్యంలో సంగీత నాటక అకాడమీ(1977) అవార్డులు వరించాయి. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లె రాధకృష్ణన్ నుంచి భామావేణి బిరుదు పొందారు. 2017లో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వారు స్వర్ణకమలం బహూకరించి నాట్య విద్యాభారతి బిరుదు అందజేశారు. యామిని అవివాహితగానే ఉండి తన జీవితాన్ని నాట్యరంగానికే అంకితం చేశారు. 1990లో ఆమె ఢిల్లీలో సొంత డ్యాన్స్ స్టూడియో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్'ను ప్రారంభించారు. ఆమె టీటీడీ ఆస్థాన నర్తకిగా సేవలందించారు. యామినీ కృష్ణమూర్తి భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9గంటలకు ఢిల్లీలోని ఆమె ఇన్‌స్టిట్యూట్‌కు తీసుకురానున్నారు. కళాకారులు, రచయితలు, ప్రముఖులు యామిని మృతిపట్ల సంతాపం ప్రకటించారు.

# అసెంబ్లీలో బిఆర్ఎస్ గొంతు నొక్కారు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 03:**

అసెంబ్లీలో బీర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడించిందని అన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.జీరో అవర్ మొత్తం ఎత్తివేశారని, ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సభలో చర్చలకు అవకాశం ఇవ్వలేదని.. ప్రజా సమస్యలపై మాట్లాడదామంటే మైకులు కట్టేశారని.. ఇదేంటని అడిగితే మార్షల్స్‌తో బయటకు తరలించారని మండిపడ్డారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడానికే అసెంబ్లీని వినియోగించు కున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదని అక్బరుద్దీన్ కూడా అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న ఎంఐఎం కూడా కాంగ్రెస్ తీరును తప్పుబట్టిందని తెలిపారు. రేవంత్ సభా నాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని అన్నారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుడు దోవ పట్టించారని విమర్శించారు. ఏ చర్చపై కూడా పూర్తిగా మాట్లాడనివ్వలేదని అన్నారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలైనా వంద రోజుల్లో అమలుచేస్తామన్న హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పారని అన్నారు.తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎక్కడైనా ఉద్యోగాలు భర్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను ఎంపిక చేస్తే.. ఈ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఒప్పందంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు ఉందని అన్నారు. ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తొక్కిపెట్టి తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అబద్దాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# కృష్ణా ఆయకట్టుకు నీరు..

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 03:**

కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ నిండటంతో.. వాటి కింద ఉన్న ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీటి ని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొద్ది రోజు లుగా ఎగువ నుంచి కృష్ణమ్మకు భారీగా వరద వస్తుండటంతో జలాశయాలన్నీ నిండు కుండలా మారాయి. దీంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో కృష్ణా ప్రాజె క్టుల కింద 14.05 లక్షల ఎకరాలకు 125 టీఎం సీల నీటిని విడుదల చేసేందుకు సర్కారు సిద్ధమ వుతోంది. రాష్ట్ర స్థాయి సాగునీటి విడుదల ప్రణాళిక కమిటీ చైర్మన్ ఈఎన్‌సీ (జనరల్) అనిల్ కుమార్ నేతృత్వంలో శనివారం జరిగిన సమా వేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్(ఆర్డీఎస్) నుంచి నాగార్జున సాగర్ దాకా ప్రాజెక్టులన్నీ నిండుగా ఉండటంతో ఈ జలాశయాల కింద పంటలకు నీటిని ఇవ్వడానికి ఇబ్బందుల్లేవని గుర్తించారు. ఇక, గోదావరి బేసిన్‌లో పలు ప్రాజెక్టుల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవు. దీంతో 15 రోజుల్లో మళ్లీ సమావేశ మై నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని నీటి పారుదల శాఖ యోచిస్తోంది. గోదావరి బేసిన్ ప్రాజెక్టుల కింద 17.95 లక్షల ఎకరాలకు 188 టీఎంసీల నీటిని సాగు అవసరాలకు ఇవ్వాలని సర్కారు భావిస్తోంది. మొత్తంగా ఈ సీజన్‌లో కృష్ణా, గోదావరి పరిధిలోని ప్రాజెక్టుల నుంచి 32 లక్షల ఎకరాల్లో పంటల సాగు కోసం 313 టీఎంసీల నీటిని అందించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## వరి, ఇతర పంటల విత్తనాల

# ఉత్పత్తి పెంచాలి

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయ, కో-ఆపరేటివ్, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల అధికారులు, ఆయా శాఖలకు అనుబంధంగా ఉన్న కార్పొరేషన్ల చైర్మన్లతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నామని సీడ్ కార్పొరేషన్ చైర్మన్, అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,700 మంది విత్తన ఉత్పత్తిదారులు ఉన్నారని, వారంతా నాణ్యత ప్రమాణాల ప్రకారమే విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నారని, ఆ విత్తనాలను ఆగ్రోస్, డీసీఎంఎస్, పీఏసీఎసల ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పరిధిలోని గోదాములు ఖాళీగా ఉంటున్నాయని, ప్రైవేటు గోదాములు మాత్రం నిండుగా ఉంటున్నాయని.. లోపం ఎక్కడుందో గుర్తించి దాన్ని పరిష్కరించాలన్నారు. వివిధ సంస్థల అధీనంలో ఉన్న ప్రభుత్వ భూములన్నిటినీ పరిరక్షించాలని, వాటిని వినియోగంలోకి తీసుకువచ్చే అంశంపైనా కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. 2024-25 ఏడాదిలో నిర్దేశించుకున్న మేరకు ఆయిల్‌పామ్ సాగును లక్ష ఎకరాలకు తీసుకువెళ్లాలన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను ఆధునికీకరించడానికి చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం 72 వేల బ్యాగుల నిల్వ సామర్థ్యం ఉండగా, ఆధునికీకరణతో దాదాపు 1.37 లక్షల బ్యాగులకు నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, దీంతో పాటు ఓపెన్ ఏరియాలోనూ నిల్వ ఉంచే అవకాశాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, నూతన సాంకేతికతతో దేశంలోనే అగ్రగామి మార్కెట్‌గా ఖమ్మం మార్కెట్‌ను ఆధునికీకరించాలన్నారు. ఆ పనులు వెంటనేమొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్లతో పాటు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కేసు సుప్రీంలో అనుమతి

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 03:**

మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణతో ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ శనివారం భేటీ అయ్యారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్నప్పుడు సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ కేసు విచారణ జరిగింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించి సీజేఐగా ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ఎన్వీ రమణ పంపించారు. ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో అనుమతించినందుకు మాజీ సీజేఐను కలిసి మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని ఈ సందర్భంగా మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభినందించారు. కాగా... ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చని తెలిపింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు,ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది. 6:1తో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించారు. సుప్రీం తీర్పుపై స్పందించిన మందకృష్ణ మాదిగ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణపై ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అది ఏపీలో అమలు అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. నాటి సందర్భంలో సీఎంగా ఎస్సీ వర్గీకరణను చంద్రబాబు నాయుడు అమలు చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు న్యాయం వైపు తీర్పు చెప్పిందని.. ధర్మమే గెలిచిందన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలిచినా ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయామని అన్నారు. ఈ విజయం కోసం 30 ఏళ్లు తపనతో కూడిన పోరాటం చేసామన్నారు. ఈ 30 ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈ విజయం అంకితం చేస్తున్నామన్నారు. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డారన్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమ వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. అణగారిన వర్గాల వైపు, పేద వర్గాలవైపు న్యాయం నిలబడిందన్నారు. ప్రధాన న్యాయమూర్తులతో పాటు, ఇతర న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలబడ్డ ప్రధాని మోడీ, అమిత్ షా, భుజాన వేసుకుని తమవైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్ట్రాల్లో విద్యా, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని... ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.





# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి

## – ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై శనివారం మధ్యాహ్నం మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ దానకిషోర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా ఖమ్మం కలెక్టరేట్ నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొనగా జయశంకర్ భూపాల్ పల్లి కలెక్టరేట్ నుండి రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 131, 135, 138 ద్వారా ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, దాదాపు 3 సంవత్సరాల నుండి దరఖాస్తుదారులు క్రమబద్ధీకరణ కొరకు ఎదురుచూస్తున్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు దూరం చేసేందుకు ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరించేందుకు నిర్దిష్ట మార్గనిర్దేశాలు జారీ చేసి జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అందువల్ల ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రభుత్వ భూమిని అక్రమాదారులకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని న్యాయబద్ధంగా ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ఆమోదించాలని సూచించారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎల్.ఆర్.ఎస్ లను ఆమోదం తెలపడానికి ఒక నిర్దిష్ట విధి విధానం ప్రకటించడం జరిగిందన్నారు. తేది: 26 ఆగస్ట్ 2020 వరకు వచ్చిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించెందుకు ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్4 స్థాయిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎల్1 స్థాయిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, టి.పి. ఒ క్షేత్రస్థాయిలో వెళ్లి ప్లాటు పరిశీలన చేయాల్సి ఉంటుంది. ఎల్2 టి.పి. ఓ , డిప్యూటీ తహసీల్దార్ పరిశీలన, ఎల్ 3 లో మున్సిపల్ కమిషనర్, డి.పి. ఒ లు ఉంటారన్నారు. ఎల్4 కలెక్టర్ స్థాయిలో తుది అనుమతి జారీ చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్లు తమ విస్తృత అధికారాలను ఉపయోగించి అవసరం అయితే తాత్కాలిక సిబ్బందిని నియమించుకుని మార్చి, 2025 లోగా అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో అనధికార లే–ఔట్లలో ఏర్పాటు చేసిన ప్లాట్లు, వచ్చిన దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా విభజించుకొని ప్లాట్ దగ్గర వెళ్లి జియో ట్యాగ్ చేసి అనుమతి ఇవ్వడానికి ఉన్న ఆస్కారాలు, రిజెక్ట్ చేయడాన్ని గల కారణాలు లతో నివేదిక తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వెళ్లి వివరాలు సేకరించేందుకు ఎల్1 టీమ్ లను నియమిస్తామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవి కాకుండా న్యాయబద్ధంగా ఉన్న ప్లాట్లకు ఎల్.ఆర్.ఎస్ ఆమోదించేందుకు చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, మున్సిపల్ కమిషనర్లు, డి.పి ఓ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



**ఫోకస్ న్యూస్, (స్టేట్ కోఆర్డినేటర్)–ఆగస్టు 3:** సదాశివపేట విద్యార్థులు,యువత గంజాయికి,డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,స్థానిక సిఐ మహేష్ గౌడ్,డాక్టర్ క్రిష్ణమూర్తి గార్లు యువతకి పిలుపునిచ్చారు. శనివారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) సంగారెడ్డి జిల్లా కమిటి అధ్వర్యంలో గంజాయి,డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుకుందాం అనే అంశంపై భవిత జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిఐ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనేకమంది విద్యార్థులు యువత గంజాయికి డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. జిల్లాల్లో, సదాశివపేట పట్టణంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్ కదలికలు కనిపించిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని యువత విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉపాధి కోసం ప్రయత్నాలు చేయాలని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచనలు ఇచ్చారు. డివైఎఫ్ఐ యువజన సంఘం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ పట్టణాల్లో, గ్రామాల్లో యువత విద్యార్థులు గంజాయి డ్రగ్స్ కు బానిసలై ఆరోగ్యాలను పాడు చేసుకోవడమే గాకుండా చెడు వ్యసనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. విద్యార్థి యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పేరు తెచ్చుకునేందుకు పూనుకోవాలని అన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది.దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు ,నైపుణ్యం అవసరం. దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం. మార్పు రావాల్సింది యువతలో, మార్పు తేవాల్సింది కూడా యువతే. దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను ,శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలని అన్నారు.మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలి. అదేవిధంగా అక్రమ రవాణాను అడ్డుకోవాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందని, డివైఎఫ్ఐ నిర్వహించే అవగాహన సదస్సులో, చైతన్యవంతమైన కార్యక్రమాల్లో విద్యార్థులు ,యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం గారు మాట్లాడుతూ విద్యార్థులు ,యువత గంజాయి డ్రగ్స్ కు బానిసలు కాకుండా మంచి ఉన్నతమైన చదువులు చదివి సమాజ అభివృద్ధికి పునాదులు వెయ్యాలని అన్నారు. డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో భవిత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలరాజ్ సార్ డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి రాజు రవి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు సాయి శివ గోవర్ధన్ యూసుఫ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





### ఇందిరా హై స్కూల్ విద్యార్థుల పట్టాభిషేక మహోత్సవంలో

## పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి
- సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలి
- నేటి బాలలే రేపటి పౌరులు

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలో ఉన్న ఇందిర హై స్కూల్లో పెట్టుబడి వేడుక ఘనంగా జరిగింది. ముందుగా నృత్య ప్రదర్శనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, నాచారం ఎస్ఐ మెహబూబ్ ఆలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరా హై స్కూల్ డైరెక్టర్ అఫ్సర్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని శాలువా తో ఘనంగా సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విద్యార్థులకు బ్యాడ్జెస్ మరియు స్లాసెస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు. తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య ను అందిస్తున్న స్కూల్ డైరెక్టర్ అఫ్సర్ మోహినుద్దీన్ ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా హై స్కూల్ డైరెక్టర్ అఫ్సర్ మోహినుద్దీన్, ప్రిన్సిపాల్ సేహనాజ్ బేగం, వైస్ ప్రిన్సిపల్ అయేషా, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల ముత్యం రెడ్డి, టేకులపల్లి రాంచందర్, విఠల్ యాదవ్, భూపాల్ రెడ్డి, రెబల్ రాజు, కట్ట బుచ్చన్న గౌడ్, రాజబాబు, టేకి రాజశేఖర్, మంగోలి శివ, మరియు టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధరణిలో వచ్చే దరఖాస్తులను కలెక్టర్ లాగిన్‌కు పంపాలి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** ధరణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్ పై ప్రిన్సిపల్ సెక్రటరీ ల్యాండ్ రెవెన్యూ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, ఒక వేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తె అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ముఖ్యంగా సక్సెషన్, మ్యూటేషన్ వంటివి లాగిన్ లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు





పరిష్కరించాలని ఆర్డీవో, తహశీల్దార్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీవో పద్మావతి, ఏ. ఒ భానుప్రకాష్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల వల్లనే సమస్యలు పరిష్కారం అవుతాయి

**ఫోకస్ న్యూస్, (సదాశివపేట్)–ఆగస్టు 3:** సదాశివపేట ఏ సమస్యలు పరిష్కారం కావాలన్నా మిరిటన్ పోరాట వల్లనే సమస్యలు పరిష్కారంతో అయినా బి కే ఎం యు జిల్లా ఉపాధ్యక్షురాలు పి వినోద తెలిపారు కరీంనగర్ జిల్లాలోని వేములవాడ పట్టణంలోతెలంగాణ వేవశయకార్మిక సంగం అధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు సదాశివపేట పట్టణం నుండి తొమ్మిది మంది వెళ్ళడం జరిగింది. ఇట్టి జాతాను జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ప్రాంతంలో అయితే మిలిటెంట్ పోరాటం జరుగుతాయో ఆ ప్రాంతంలో సమస్యలు పరిష్కారం అవుతాయి హక్కుల కోసమే మనమందరం పిడికిలి బిగించాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఎన్నికల హామీ ఇచ్చిందో ఆ హామీలు నెరవేరాలంటే మనం కలిసికట్టుగా ఈ ప్రభుత్వం తోమన మస్యలను పరిష్కరించుకోవాలి అందులో భాగంగానే ఈరోజు వేములవాడలో జరిగే రాజకీయ శిక్షన తరగతుల్లో సుదీర్ఘంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ ప్రభుత్వం కూడా సమస్యలను అమలు చేయకుండా మొండికేస్తే గత కేసీఆర్ ప్రభుత్వంలో ఏ విధంగా అయితే పోవడం చేసి ఆయనకు గద్దె దించినాము ఈ ప్రభుత్వాన్ని కూడా అలాగే దించుతాము ఇంకా ఈ కార్యక్రమంలో బి కే ఎం యు నాయకులు పాండు లింగం .పూలమ్మ లక్ష్మి .యాదమ్మ. తదితరులు. పాల్గొన్నారు.





## కీర్తిశేషులు ఇందూర్ కర్ అన్నపూర్ణ జ్ఞాపకార్థం అన్నదానం

### – పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**ఫోకస్ న్యూస్, (సదాసిపేట్)–ఆగస్టు 3:** వికారాబాద్ కీర్తిశేషులు ఇందూర్ కర్ అన్నపూర్ణ జ్ఞాపకార్థంహొమాతృమూర్తి ఇందూర్ రుక్మిణమ్మ సౌజన్యంతోహొశనివారం నాడు హనుమాన్ మందిరంలోహొరవీందర్ శర్మ పరివేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలుహొనిర్వహించి పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా పేదవృద్ధులకు 30మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రుక్మిణమ్మ కుటుంబ సభ్యులుహొ విజయ. అరుణ. శాలిని. పార్వతమ్మ. రాజు. రమేష్. తదితరులు పాల్గొన్నారు.

